పలు వార్డులలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్

బాపట్ల -నవభూమి : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో సోమవారంమునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.జి బిసి రోడ్డులో పారిశుద్ధ్య పనితీరును పరిశీలించారు.పారిశుధ్య మెరుగుదలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లకు కొన్ని సూచనలు చేశారు.త్రాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు.వార్డులలో ఎక్కడా కూడాను తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.దిగువ ప్రాంతాలకు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా తప్పక నీటి సరఫరా చేయాలన్నారు.సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. 10వ తరగతి పరీక్షల ప్రారంభం సందర్భంగా స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ఆయన పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.5వ సచివాలయ పరిధిలోని యాదవపాలెంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున వార్డుల నందు ప్రతిరోజు ఫాగ్గింగ్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.ఈ పర్యటనలో వారి వెంట

అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్,శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణా,పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

అర్హులైన తూర్పుగోదారి జిల్లాలోని డప్పుకళాకారులకు చర్మకారులకు పెన్షన్‌లను మంజూరు చేయాలి

దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ విజ్ఞప్తి

రాజమండ్రి-నవభూమి :తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ గౌరవ శ్రీ ఎస్ చిన్నరాములు ని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ కలిసి తూర్పుగోదావరి జిల్లా లోని అర్హులైన డప్పు కళాకారులు, చర్మకారులకు పెన్షన్ లను మంజూరు చేయాలని వీరి యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అందుకు జెసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండలం చర్మకారుల అధ్యక్షులు దొండపాటి సువర్ణరాజు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతి దేహం లభ్యం

ఉప్పలగుప్తం (నవభూమి):ఉప్పల గుప్తం మండలం, సరిపల్లి గ్రామం పరిదిలోని అమలాపురం నుండి చల్లపల్లి గ్రామం వైపు పోవు పంట కాలువలో సుమారు 50 నుండి 55 సంవత్సరములు గల గుర్తుతెలియని మగ శవమును ఉప్పలగుప్తం పోలీసు వారు గుర్తించినారు సదరు మృతదేహంను గూర్చి సరిపల్లి వీఆర్వో ఉప్పలగుప్తం యస్ఐ రాజేష్ ఫిర్యాదు ఇవ్వగా ఉప్పలగుప్తం యస్ఐ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. కావున మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు ఉప్పలగుప్తం ఏస్.ఐని సంప్రదించాల్సినదిగా కోరుచున్నాను.

భూ కబ్జాదారుల నుంచి మాజీ సైనికుల పొలాలను కాపాడండి

ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షులు షేక్ మాబు జిల్లా కలెక్టర్‌కు వినతి

నెల్లూరు,మార్చి 17,(నవభూమి)::నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండల పరిధిలోని చెముడుగుంట గ్రామం దగ్గర కుంకుమపూడిలో సర్వే నెంబర్లు 30,31,35,36,48లలో సుమారు 70 ఎకరాల పొలాల భూమిని మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిందని.. ఆ పొలాల భూములో కొంతమంది భూకబ్జాదారులు మాజీ సైనికుల పొలాలని కబ్జా చేస్తున్నారని.. కబ్జాదారులపై చర్యలు తీసుకొని.. మాజీ సైనికుల పొలాలని కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ మాబు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని పలు గ్రామాలలో మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన పొలాల భూములు ఉన్నాయన్నారు.అయితే ఆ పొలాల్లో కొంతమంది భూకబ్జాదారులు కబ్జా చేసి ఉన్నారని ఆరోపించారు.కబ్జా చేసిన భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇంకనైనా ఉన్నత అధికారులు స్పందించి మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన పొలాలను కాపాడి.. మాజీ సైనికులకే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తల మధు, దుంపల సుబ్బారావు,ఆర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు దక్కా చిరంజీవి,యు మాలకొండయ్య, నిమ్మల సుబ్బయ్య, ధనుంజయ,తదితరులు పాల్గొన్నారు.

మల్లవరం,చెట్టున్నపాడు గ్రామాల పరిధిలో ఈ కేవైసీ చేయించుకోవాలి

గ్రామ రెవెన్యూ అధికారి కొత్తూరి ధీనరాజు

దెందులూరు.మార్చి 17 నవభూమి :భీమడోలు మండలం పరిధిలోని మల్లవరం. చెట్టున్నపాడు రెవిన్యూ గ్రామ పరిధిలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఆ కుటుంబంలో ఉన్న పది సంవత్సరాల్లోపు చిన్నారులను తప్పనిసరిగా ఈ కెవైసి చేయించుకోవాలని మల్లవరం చెట్టున్నపాడు గ్రామ రెవెన్యూ అధికారి దీనరాజు అన్నారు. మల్లవరం పరిధిలో సోమవారం పలు కుటుంబాలకు వెళ్లి రేషన్ కార్డులో ఉన్న 7 సంవత్సరాల 8 సంవత్సరాల చిన్నారులతో ఈ కేవైసీ చేయించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రేషన్ కార్డు కలిగిన వారు ఈ కేవైసీ చేయించుకోవాలని వీఆర్వో దీనరాజు సూచించారు.

ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెండేళ్లు

పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యకర్తల సంబరాలు

నెల్లూరు,మర్చి 17, (నవభూమి): నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అఖండ విజయం సాధించి... రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్య కర్తలు,మిత్రులు అభిమా నులు,కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాకతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయం కిక్కిరిసింది. కార్యకర్తల సందడితో పరిసర ప్రాంతాలన్ని కోలాహాలంగా మారాయి.ఈ సందర్భంగా వైసిపి నాయకులు,అభిమానులు మాట్లాడుతూ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదిగి విద్యాసంస్థలు స్థాపించి నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అద్భుతమైన సేవలందిస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్సీగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలుపు.. ఒక చరిత్ర అన్నారు.నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్‌గా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సేవలందిస్తూ.. నెల్లూరు రెడ్ క్రాస్ కు దేశ స్థాయిలో గుర్తింపు.. తీసుకువచ్చారని తెలిపారు.పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏ రంగంలో అడుగుపెట్టిన ఆరంగానికి వన్నె తెచ్చే విధంగా ఆయన సేవలందిస్తున్నారని కొనియాడారు.పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సేవలను మెచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ బాధ్యతలు అప్పగించారని తెలిపారు.సిటీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రజల పట్ల ఆయన చూపుతున్న ఆదరణకు ప్రజల్లో ఎనలేని అభిమానం సంపాదించుకున్నారని తెలిపారు.సిటీ ఇంచార్జ్ గా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డ సారధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకోవడం ఖాయమన్నారు.ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా తామంతా పనిచేసి మళ్లీ ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పలు కార్పొరేటర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన

సమస్యలు పరిష్కారం చేయాలి

◆ దెందులూరు తాసిల్దార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం చేసిన సిపిఎం నాయకులు

దెందులూరు, మార్చి 17 నవభూమి :దెందులూరు మండలంలో సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నాడు దెందులూరు మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 7 నుండి 18 వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయడం కోసం మండలాలలో సైకిల్,పాదయాత్రలు పర్యటనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.దాంట్లో భాగంగానే దెందులూరు మండలంలో సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యాత్ర సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు, దళితులు పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు యాత్ర బృందం దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రధానంగా ఈ గ్రామాల్లో భూమి, ఇండ్ల స్థలాలు, మంచినీరు, రోడ్లు డ్రైనేజీ వంటి సమస్యలు తాండవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో దళితులు యొక్క భూములు అసైన్డ్, సీలింగ్ భూములను ఆధిపత్య వర్గాలు భూస్వాములు అన్యాక్రాంతం చేసి ఆక్రమించుకున్నారని మండిపడ్డారు. అసైన్మెంట్ చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అమలు చేయకపోగా చట్టాన్ని దొంగలు తొక్కే భూస్వాములకు అండగా నిలిచారని విమర్శించారు. దోసపాడు,కొవ్వలి,పోతునూరు, సత్యనారాయణ పురం గ్రామాల్లో వందలాది ఎకరాల అసైన్మెంట్ భూములు అన్యాక్రాంతమైన మండిపడ్డారు ఈ భూములపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించాలని కోరారు. కొవ్వలి మంచినీటి చెరువు సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు.ఆ నీరు తాగడం వల్ల డయేరియా,మలేరియా,కలరా వంటి వ్యాధులతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. గ్రామాల కానుకను వందలాది ఎకరాల చేపలు చెరువులు అక్రమంగా తవ్వడం వలన నిత్యం మంచి నీటి సమస్యతో ప్రజలు సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీనిలో సిపిఎం జిల్లా నాయకులు మండల నాయకులు డి నాగేంద్ర, పి ఆనందరావు సిహెచ్ జాన్ రాజు మాణిక్యం దీవినమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై విచారణ చేయిస్తా..

ప్రజా సొమ్ము తిన్న వారి నుంచి కక్కిస్తా

◆ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ రియాక్షన్◆ డంపింగ్ యార్డ్, కుక్కల ఆపరేషన్ల అవినీతిపై వాడీ వేడి చర్చ

◆ కార్పొరేటర్ల లేవనెత్తిన సమస్యల్ని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ

అనంతపురం మార్చి17 నవభూమి :అనంతపురం నగరపాలక సంస్థలో జరిగిన అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందని..ప్రజల సొమ్ము తిన్న వారి నుంచి అది కక్కిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. అనంతపురం నగర పాలక సంస్థలో జరిగిన బడ్జెట్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పలువురు కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే డంపింగ్ యార్డ్, కుక్కల ఆపరేషన్లతో పేరుతో జరిగిన అవినీతి గురించి ఎమ్మెల్యే ప్రసావించగా.. మేయర్ వసీం, పలువురు కార్పొరేటర్లు వాగ్వివాదానికి దిగారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మేయర్ అనగా.. ఎమ్మెల్యే కూడా స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. ఈ అవినీతిపై కచ్చితంగా విచారణ జరుగుతుందని.. ఎవరెవరు ఎంత తిన్నారో.. ఎవరెవరి వాటాలు ఎంతో తేలుస్తామని..అంతే కాకుండా వారి నుంచి కక్కిస్తామని వ్యాఖ్యలు చేశారు. మరోవైపు నగరంలో రోడ్డు విస్తరణ పేరుతో విగ్రహాలు తొలగించాలని..వాటిని అలాగే తిరిగి పునఃప్రతిష్టాంచాలన్నారు. ఇంకో సందర్భంలో ఈ 9నెలలుగా ఎలాంటి పనులు జరగలేదని కొందరు కార్పొరేటర్లు చెప్పగా.. ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ దెబ్బకు కనీసం పనులు చేయాలంటే కూడా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. కౌన్సిల్ సమావేశం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పాలకసంస్థలో మొత్తం 135కోట్లతో బడ్జెట్ కు ఆమోదం తెలిపినట్టు తెలిపారు. నగరంలో చాలా సమస్యల్ని కార్పొరేటర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని.. కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామన్నారు. గత నాలుగేళ్లుగా జరిగిన పనులన్నీ ఈ తొమ్మిది నెలల కాలంలోనే చేసినట్లు వివరించారు. రుద్రంపేట రోడ్డు, శ్రీనగర్ కాలనీలో 80ఫీట్ రోడ్డుతో పాటు చాలా పనులు చేసినట్టు వివరించారు. త్వరలోనే డంపింగ్ యార్డ్ ను పూర్తిస్థాయిలో క్లియర్ చేస్తామని.. అక్టోబర్ రెండు తర్వాత ఒక టన్ను చెత్త కూడా కనిపించకుండా చేస్తామని స్పష్టం చేశారు. మరువవంక ప్రొటెక్షన్ వాల్ 88 కోట్లతో ప్రతిపాదనలు పంపామని..దీనిని మంజూరు చేస్తామని మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇచ్చినట్టు చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేస్తామని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని.. దీనికి ఇప్పటికే డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు. త్వరలోనే అది కూడా మంజూరవుతుందన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో 40 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు మొదలు పెట్టనున్నట్టు వివరించారు. నగరంలో అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన అన్నపూర్ణ దేవి భోజనశాల , ధ్యాన యోగ మందిరం

మాడుగుల మార్చి 17 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగులలో షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణం లో షిరిడి సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యం లో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణ దేవి సామాజిక భోజన శాల భవనం , ధ్యాన యోగ మందిరం ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది.ఈ భవనాన్ని ఆలయ వ్యవస్థాపకులు మద్దుల సత్యనారాయణ , మద్దుల కొండలరావు రాధిక దంపతులు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి , మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి , ఎంపీపీ వెంకట రాజారాం , వార్డు మెంబర్లు , ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జాప్యం లేకుండా ప్రజాసమస్యలు పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

నెల్లూరు,మార్చి 17,(నవభూమి)::ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి,జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 303 అర్జీలను ప్రజలు అందజేశారు.వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 150, మున్సిపల్‌శాఖకు సంబంధించి 23,సర్వేకు 20, పంచాయతీరాజ్‌శాఖకు 30 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాడుగులలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

మాడుగుల మార్చి 17 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక వేంకటేశ్వర స్వామి దేవాలయం లో సోమవారం టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు ఆధ్వర్యం లో విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ లో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.కావున ప్రతి కార్యకర్త కష్ట పడి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు , మాడుగుల క్లస్టర్ ఇన్చార్జి లు పుప్పాల రమేష్ , గొల్లవిల్లి శ్రీరామమూర్తి , మాడుగుల పట్టణ అధ్యక్షులు రంజిత్ వర్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

అమలాపురం. మార్చి17.(నవ భూమి ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రశాంతంగా ప్రారంభమమయ్యాయి మొత్తం 110 కేంద్రాలలో 19.217 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానునట్లుగా అధికారులు వెల్లడించారు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు.

చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల – నవ భూమి : బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చంద్రపాటి సత్యనారాయణ, రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు చంద్రపాటి వెంకట రామమోహన్‌రావు (రాంబాబు),ఉదయలక్ష్మి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బూర్లె రామసుబ్బారావు,జిట్టా శ్రీనివాసరావు,ఆర్.టి.సి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్తమాసు సత్యనారాయణ,వక్కల గడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.బాపట్ల పట్టణం గడియార స్తంభం వద్ద జనసేన పార్టీ నాయకులు సాయి ఆధ్వర్యంలో అక్షయ హెల్పింగ్ హాండ్స్ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మందపాటి ఆంధ్రేయ,కుట్టు బోయిన రమేష్,సబినేని కిషోర్, అడే వంశీ, షాలెం,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి

మండల కేంద్రంలో వారానికి 3 సార్లు తాగునీరు సరఫరా చేయాలి

పెద్దకడబూరు నుంచి బైచిగేరి క్రాస్ రోడ్ వరకు తారు రోడ్డు వేయాలి

పెద్దకడబూరు మార్చి 17 (నవభూమి) :పెద్దకడుబూరు మండల కేంద్రంలోనూ అలాగే ఆయా గ్రామాలలోనూ నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మలరామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ఎస్సీ కాలనీ లో గ్రామసచీవాలయం నెంబరు-2 ఎదుట ప్రధాన రహదారి లో సిపిఎం నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా రామన్న మాట్లాడుతూ మండల కేంద్రంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వెంటనే నిర్మించాలని చేయాలి.అంబేద్కర్ విగ్రహం దగ్గర చెత్త చెదారంను తొలగించాలి.మండల కేంద్రంలో వారానికి మూడుసార్లు తాగునీరు సరఫరా చేయాలని అలాగే ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రం చేయాలి.ఎస్ ఎస్ ట్యాంకుల దగ్గర ఫిల్టర్ బెడ్లు మార్చాలి.పెద్దకడబూరు నుంచి బైచి గేరి క్రాసు రోడ్డువరకు తార్ రోడ్ వేయాలిఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అయన డిమాండ్ చేశారు.ఈ

ఘనంగా విజయ దుర్గా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

మాడుగుల మార్చి 17 నవభూమి :మాడుగుల మండల కేంద్రం మాడుగుల లో స్థానిక పార్థ సారథి స్వామి వారి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ విజయ దుర్గా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం దుక్కా రమణ రెడ్డి సత్యవతి దంపతులు సహకారం తో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. అదే ప్రాంగణం లో శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అలాగే మధ్యహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈ.తిక్కన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు యు.ఈరన్న.సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి దేవదాస్.సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు యు శ్రీనివాసులు సిపిఎం మండల కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్లు సిపిఎం మండల కమిటీ సభ్యులు కే హనుమంతు సిపిఎం మండల కమిటీ సభ్యులు కేఎస్ రామన్న సిపిఎం మండల కమిటీ సభ్యులు జి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 17 నవభూమి :జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారులు, ఏపీ ట్రాన్స్‌కో, జెన్కో, రైల్వే, పవర్ గ్రిడ్, తదితర ప్రాజెక్టులకు భూసేకరణపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి, ఎన్.హెచ్ 67, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్కో, రైల్వే, పవర్ గ్రిడ్, ఏపీఐఐసీ, హెచ్ఎన్ఎస్ఎస్, తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, భూమి అప్పగింత పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో నెలకొన్న చిన్నపాటి, ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి జాతీయ రహదారుల పనులు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దార్ లు హరికుమార్, మోహన్ కుమార్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియజుద్దీన్, ఎన్.హెచ్ పిడి తరుణ్ కుమార్, ఆయా శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన

◆ పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత

మార్టూరు, మార్చి 17 (నవభూమి) ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ ఫెయిర్ కు 220 మంది యువతీ యువకులు హాజరు కాగా 55 మంది సెలక్ట్ అయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి,దానికి అనుసంధానంగా మరో కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.ఏపీ లో యువతకు రానున్న మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పినే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ కో కార్తీక్, బెజ్జం అఖిల్, మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆడుసుమల్లి శ్రీను, సీతారామయ్య, శ్రీను లు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు భూమాయాజాలం

రూ.3 కోట్ల భూమిని కబ్జా

◆ రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి రికార్డులో భార్య పేరు చేర్చి భార్య నుంచి కుమారుని పేరు మీదుగా అక్రమ రిజిస్ట్రేషన్

◆ అతనిపై చర్యలు తీసుకుని మా భూమి మాకు తెప్పించండి ◆ ఈ విషయాన్ని కలెక్టర్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

పెద్దకడబూరు మార్చి 17 (నవభూమి):పెద్దకడుబూరు మండల కేంద్రానికి చెందిన వై.సి.పి నాయకుడు జగతప్ప గారి ముక్కరన్న అక్రమంగా రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి ఫారం-33ఎ. ఫారం-42,ఫారం-54 లో తన భార్య అయిన జె.రుతమ్మ పేరును చేర్చి పట్టాదారు పాసు పుస్తకము పొంది వెంటనే తన కూమారుడు అయిన జగతప్ప గారి హనుమన్న పేరు మీదుగా అక్రమ దానమిచ్చినట్లు దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేయించినారని భాదితులు గంగులపాడు గ్రామానికి చెందిన కురువ కృష్ణ,కురువ సోము,పింజరీ మోదిన్ పీరాలు తహశీల్దార్ కార్యలయం ఎదుట అవేదన వ్యక్తం చేసారు. ఈ సంద ర్భంగా కురువ కృష్ణ, కురువ సోము,పింజరీ మోదిన్ పీరా మాట్లాడుతూ.మాకు పెద్దకడబూరు గ్రామ రెవిన్యూ పాలిమేర పరధిలోనే సర్వేనెంబర్ 165 నందు 2-66(య.సెంట్లు) సర్వే నెంబర్ 164 / ఎ5 నందు 1-41 య.సెంట్లు మొత్తం 3-07 సెంట్లు మా తాతలైన గంగులపాడు పెద్దలింగప్ప, ఈశ్వరప్ప పేర్ల మీద వ్యవసాయ భూమి కలడు సదరు భూమి మాకు మా పెద్దల వలన సంక్రమించబడి వంశపాత్యం పరంగా సాగుబడి చేసుకొనుచున్నాము. నేటికి గడచిన ఇప్పటికి 60సంవత్సరాలు నుండి ఇప్పటి వరకు భూమి సైతం మా స్వాధీన అనుభవ సాగుబడిలో ఉంది రెవిన్యూ రికార్డులైన ఫసలీ నెంబర్ 1405, 1410, 1411.1421 నుండి ఫసలీ నెంబర్ 1431 వరకు మా తాతలైన గంగులపాడు పెద్దలింగప్ప, ఈశ్వరప్ప పేర్లు అనుభవ హక్కుదారుల నమోదు కాబడినాయి అయితే గత ప్రభుత్వం చెప్పట్టిన జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక భూములరీసర్వే కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన జగతప్ప గారి ముక్కరన్న అనేవ్యక్తి తన రాజకీయ పలుకుబడితో రీసర్వే అధికారులకు ముడుపులిచ్చి వారిని మేనెజ్ చేసి వెబ్ ల్యాండ్ నందు మా తాతల పేర్లు తొలగించి అక్రమంగా వెట్యండ్ ఆన్లైన్ నందు తన భార్య అయిన జి. రుతమ్మ భర్త జగతప్ప గారి ముక్కరన్న పేరును నమోదు చేయించి అదంగల్ 1బి మరియు రీసర్వే పాసుపుస్తకము పొంది. అంతటితో ఆగకుండా తన కుమారుడైన జగతప్ప గారి హనుమన్న ముక్కరన్న అను పేరు మీదుగా అక్రమంగా (తన భార్య తన కుమారునికి భూమిని దానమిచ్చినట్లుగా) దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్ చేయించినాడు 28.05.2024 తేదీ నాడు డాక్యుమెంట్

నెం.1899/2024 అధోని సబ్ రిజిష్టర్ ఆఫీస్ నందు ఈ విషయం మాకు మా తాతల పేర్లు తొలగించి.మాపేర్లు మీదుగా వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసుకుందమని 2024 జూన్ నెలలో మండల తహశీల్దార్వారికి అర్జీ పెట్టుకొనగా అసలు విషయం (అక్రమంగా భూ రికార్డులు తారుమారు జరిగిన విషయం) వెబ్ ల్యాండ్ నందు జె.రుతమ్మ పేరు ఆన్లైన్ ఎక్కటం వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిన విషయం తెలిసింది.దీంతో మా భూమి వివరములు ఎలాంటి హక్కుదార్లు కాని,అనుభవదార్లు కాని,వారసులు కాని అక్రమ భూకబ్జాదారుల పేర్లు వెబ్ ల్యాండ్ నందు నమోదు కావడంతో మాకు దిక్కుతోచని స్థితి నెలకొంది. తీవ్ర మనోవేదనకు లోనవుతున్నాం కావున తమరు దయవుంచి అసలు ఏలాంటి హక్కుదార్లు కానీ,అనుభవదార్లు కాని,వారసులు కాని మా భూమికి సంబంధం లేని వ్యక్తుల పేర్లపై వి.ఆర్.ఓ. ఆర్.ఐ.తహశీల్దార్ లు కనీసం ఫీల్డ్ ఎంక్వర్ చేయకుండా రిసర్వే సమయంలో మాకు నోటీసులు తెలుపకుండా ఎలా వేరే వ్యక్తుల పేర్లు నమోదు చేసారో రీసర్వే అధికారుల పై చర్యలు తీసుకోవాలని అలాగే భూ కబ్జాకు పాల్పడిన అక్రమ వెబ్లాండ్ నందు తన భార్య పేరును ఎక్కించి మరియు అక్రమ రిజిస్ట్రేషన్ పాల్పడిన జగతప్ప గారి ముక్రన్న మరియు భార్య రుతమ్మ కుమారుడు జె. హనుమన్న అను భూకబ్జాదారులపై క్రిమినల్ చర్యలు తీసుకొనుటకు ఆదేశం అలాగే వీరు పేర్లు ఆన్లైన్ నందు తొలగించి వీరు చేసుకున్న అక్రమ రిజిస్ట్రేషన్ సైతం రద్దుపరిచి మాకు న్యాయం చేయాలని కోరారు.

డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులకు

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించండి

◆ శాసనమండలిలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు,మార్చి 17,(నవభూమి)::డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గళం విప్పారు.ఏపీ శాసనమండలి సమావేశాలలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ ప్రభుత్వం పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు.డిగ్రీ విద్యార్థులతో పాటు పీజీ విద్యార్థులు 40 వేల మంది ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇంకా పెండింగ్లో ఉండటం వల్ల కళాశాలలో సర్టిఫికెట్లు కూడా తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారందరికీ ఎప్పటిలోగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తారని ప్రశ్నించారు.యుజి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు 4200 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాల్సి ఉందని తెలిపారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు అందక దాదాపుగా 13 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ రోజు 2 వేల కోట్లు వసతి దీవెనకు హాస్టల్ ఫీజులు కూడా పెండింగ్లో ఉన్నాయని తెలిపారు.టిడిపి ప్రభుత్వంలో 2018-19కి సంబందించి 1880 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉంటే.. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత 2019-20కి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులతో పాటు పాత బకాయిలను కలిపి 4200 కోట్ల రూపాయల ఒకేసారి జమ చేయడం జరిగిందన్నారు.క్రమం తప్పకుండా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తు చేశారు.ప్రస్తుతం మన రాష్ట్రంలో జిల్లా పరిషత్ లో హైస్కూల్ ం పాఠశాలలు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నయాన్నారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద గ్రామీణ ఆడపిల్లలకు అందుబాటులో జూనియర్ కళాశాల ఉండాలన్న సంకల్పంతో 292 హైస్కూల్ ం పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.హైస్కూల్ ప్లస్ పాఠశాలల మూలంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీజీటీ లుగా ప్రమోషన్ లు కల్పించామని తెలిపారు.ఆ తరువాత సంవత్సరం 2024లో మరో 210కో ఎడ్యుకేషన్ పాఠశాలను హైస్కూల్ ప్లస్ గా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందులో విద్యార్థులు చేరినప్పటికీ సిబ్బంది నియామకాలు చేపట్టకుండా వాటిని నిర్వీర్యం చేసిందన్నారు.తద్వారా చాలా మంది ఆడ పిల్లలు ఇంటర్ విద్యకు దూరమయ్యారని తెలిపారు.అయితే,ఇప్పుడు పిల్లలు తక్కువగా ఉన్నారన్న కారణంగా జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఉన్న మొత్తం 502 హైస్కూల్ ప్లస్ పాఠశాలలనే రద్దు చేస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు.ఈ నేపథ్యంలో హైస్కూల్ ం పాఠశాలలుగా అయినా లేదా వాటిని జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలలుగా అయిన పేరు మార్చి అలానే కొనసాగించడంతో పాటు మిగిలిన 210 హై స్కూల్ ప్లస్ లలో కూడా పీజీటల నియామకం జరిపి,పేద,బడుగు,బలహీన గ్రామీణ విద్యార్థులకు ఇంటర్ విద్యను చేరువ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అహంకారపు బ్యాంకు మేనేజర్‌ను సస్పెండ్ చేయాలి

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

పెద్దకడబూరు మార్చి 17 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ను అసిస్టెంట్ మేనేజర్ వేణును సస్పెండ్ చేయాలంటూ సోమవారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్,మండల కార్యదర్శి వీరేష్,పార్టీ సభ్యులు రాజు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీ యూనిట్స్ ను కేటాయించిందన్నారు.స్థానిక మండలానికి 50 యూనిట్లు కేటాయించి,91.5 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. దీంతో అర్హులైన నిరుద్యోగులు ధరఖాస్తు చేసుకున్నారన్నారు.ఇక్కడికి అధికారులు అర్హులైన వారికి కాకుండా రాజకీయ నాయకులు సూచించిన వారికే యూనిట్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కావున అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన నిరుద్యోగులకు యూనిట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖాతాదారుల సమస్యలపై ధర్నా అనంతరం సీపీఐ పార్టీ బ్యాంకు మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వాలని చూస్తే గంటవరకు బయటకు రాకుండా అహంకార పూరితంగా వ్యవహరించడం శోచనీయమన్నారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్ నిరంజన్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిక్కన్న,రెక్కల గిడ్డయ్య,మారెప్ప, ఆంజనేయ,లక్ష్మన్న,నాగేష్,రాము,బాబు తదితరులు పాల్గొన్నారు.

కొక్కిరాయిలంకలో ప్రధాన రహదారి పక్కన ఆక్రమణల పర్వం..

దెందులూరు.మార్చి 17 నవభూమి :గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొల్లేరు గ్రామాలను పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేసింది. కనీసం వాహనాలు వెళ్లేందుకు సరైన రహదారి లేక గుంతల రోడ్లలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దెందులూరు నియోజ కవర్గం పరిధిలోని ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయి లంక గ్రామ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న అనే ధీమాతో కొంతమంది ప్రధాన రహదారి పక్కన ఆర్ అండ్ బి మరియు పంచాయతీ స్థలాలను సైతం ఆక్రమించి దర్జాగా షాపులను ఇళ్లను నిర్మించారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తూన్నారు. ఇప్పటికే గ్రామ రెవెన్యూ అధికారి పంచాయతీ కార్యదర్శి అక్రమదారులకు నోటీసు అందించినప్పటికీ కూడా కొంతమంది వైసీపీ నేతలు దర్జాగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొంతమంది గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

మాడుగుల మార్చి 17 నవభూమి :మాడుగుల : మండలంలోని పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభ మయ్యాయి.మండలం లోని ఐదు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 711 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 704 మంది విద్యార్థులు హాజరయ్యారు.తొలి రోజు పరీక్ష కు 7 మంది విద్యార్థులు హాజరు కాలేదు. మండలం లోని మాడుగుల బాలుర ఉన్నత పాఠశాల , బాలికల ఉన్నత పాఠశాల , తాటిపర్తి గిరిజన ఆశ్రమ పాఠశాల , ఓమ్మలి , కేజే పురం పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.పోలీసులు ఆధ్వర్యం పకడ్బందీగా 144 సెక్షన్ విధించారు.

పిఏసిఎస్ సమావేశం

అమలాపురం రూరల్ (నవభూమి) :సాకుర్రు శ్రీ సత్యేశ్వర స్వామి వ్యవసాయ సహకార పరపతి సంఘము నందు జరిగిన సంఘ మహాజన సభకు హాజరైన సంఘ పర్సన్ ఇంచార్జి ఎ స్వర్ణ లహరి మరియు సంఘ సభ్యులు ముత్తా బత్తుల వెంకటరమణ, చోల్లంగి వీర వెంకట సత్య సాయి బాబా నక్కా వెంకటేశ్వర రావు, నూకల సూర్యచంద్ర రావు, పులవర్తి కృష్ణా రావు, దొమ్మేటి సాంబ శివరావు, బొంతు గోపాలం, బండారు వెంకటేశ్వర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశ పెట్టాలి

బాపట్ల – నవభూమి : ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశ పెట్టాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్‌కి సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు అర్జీ అందజేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు పార్టీ నాయకులతో కలిసి రాబోయే ఎన్నికలలో భారతదేశంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశపెట్టాలని గ్రీవెన్స్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన విలేకరులతో మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్యకు సంబంధించి భారతీయజనతాపార్టీ కాంగ్రెస్ పార్టీ తరువాత మూడవ అతిపెద్ద పార్టీ సమాజవాది పార్టీ అన్నారు.జాతీయ అధ్యక్షుడు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ ఇటీవల లోక్ సభలో మాట్లాడుతూ తమ పార్టీ ఉత్తర్ ప్రదేశ్‌లోని 80కి 80 లోక్‌సభ స్థానాలు గెలిచినప్పటికీ ఈవీఎంల కంటే తాను బ్యాలెట్ సిస్టం మాత్రమే ఉండాలన్నారు.బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈవీఎంలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేస్తూ రాజ్యసభ ప్రోత్సహిత సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఈవీఎంల సామర్థ్యానికి సంబంధించి పుస్తకం కూడా రాసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈవీఎంలు రద్దుచేసి బ్యాలెట్‌తో ఎన్నికలు జరిపించాలని సమాజవాది

పార్టీ డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు,కాంద్రు శరత్‌కుమార్,జయ రావు,జిల్లపేగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్‌లను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మార్చి 17 నవభూమి :సిఎస్ఆర్ యాక్టివిటీల కింద కెనరా బ్యాంకు అందజేసిన కంప్యూటర్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సిఎస్ఆర్ యాక్టివిటీల కింద కెనరా బ్యాంకు వారు అనంతపురం డిఆర్డీఏ కార్యాలయానికి 3 కంప్యూటర్ సిస్టంలను, 1 ప్రింటర్ అందజేయగా, వాటిని జిల్లా కలెక్టర్ చేతులమీదుగా డిఆర్డీఏ పిడికి అందజేశారు.ఈ సందర్భంగా ఎల్డిఎం నర్సింగరావు, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య మాట్లాడుతూ డిఆర్డీఏ కార్యాలయానికి కంప్యూటర్ లు కావాలని అడగడం జరగగా, కెనరా బ్యాంకు నుంచి సిఎస్ఆర్ యాక్టివిటీల కింద 2 లక్షల రూపాయల విలువైన 3 కంప్యూటర్ సిస్టంలను, 1 ప్రింటర్ ను డిఆర్డీఏ కార్యాలయానికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, కెనరా బ్యాంకు తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ మిథన్థయ్య, ఏజిఎం లారెన్స్, అనంతపురం ఆర్ఓ సీనియర్ మేనేజర్ బివి.మను, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కొల్లేటికోట పెద్దింట్లమ్మ తల్లి ఉత్సవాలు

దెందులూరు మార్చి 17 నవభూమి :జిల్లాలోనే అత్యంత వైభవంగా కన్నుల పండుగగా కొల్లేటికోట గ్రామ దేవత శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగి సోమవారం ముగిశాయి. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వెలసిన అమ్మలకే అమ్మగా శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఉత్సవ మహోత్సవాలను శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ గ్రామస్తులు సహకారంతో ఎంతో వైభవంగా ఉత్సవాలు జరిగి ముగిశాయి. ఉత్సవాలు విజయవంతం అవ్వడానికి సహకారం అందించిన కొల్లేటి గ్రామాల ప్రజలందరికీ ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజలకు అధికారులకు పోలీస్ శాఖ అధికారులకు శ్రీ పెద్దింట్లమ్మ ఆలయ ఈవో కూచిపూడి శ్రీనివాస్. ఆలయ సిబ్బంది సహాయకులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

చాకలి గేరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మృతి

కోసిగి.మార్చి17 (నవభూమి) :మండల కేంద్రమైన కోసిగిలోని చాకలి గేరి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కవిత (28) ఆనారోగ్యంతో ఆదివారంనాడు రాత్రి ఆత్మకూరులో మృతి చెందడం జరిగింది.2018 డిఎస్సిలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సంపాదించి మొదటి పోస్టింగ్ కోసిగిలోని చాకలి గెరి ప్రాథమిక పాఠశాలకు 2021 సంవత్సరం సెప్టెంబర్26 తేదీన ఉపాధ్యాయురాలుగా ఉద్యోగంలో చేరినట్లు తెలిసింది.అయితే ఆనారోగ్యం కారణంగా గత మూడు నెలల క్రితం మెటర్నరి లీవులో వారి సొంత గ్రామమైన ఆత్మకూరుకు వెళ్లినట్లు తెలిసింది.అయితే ఆదివారంనాడు రాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కన్ను మూసినట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే కోసిగి ఎంఇఓ శోభారాణి పాఠశాలకు వెళ్లి కవిత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కవిత సహచర ఉపాధ్యాయులతో కవిత గురించి అడిగి తెలుసు కోవడం జరిగింది.మృతి చెందిన కవితకు ఒక సంవత్సరం క్రితమే వినోద్‌తో పెళ్లి అయినట్లు తెలిసింది.కవిత మృతి పట్ల మండల ఉపాధ్యాయులు దిగ్భ్రాంతి వెక్తం చేస్తూ వారి కుటుంబానికి వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.హుటాహుటిన కొంతమంది ఉపాధ్యాయులు ఆత్మకూరు తరలి వెళ్లారు.

పదో తరగతి ముగిసేవరకు ఇసుక తిప్పర్లు రద్దు చేయండి

కోసిగి.మార్చి17 (నవభూమి):పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసేంత వరకు కోసిగి ఎహల్వి రోడ్డులో తిరుగుతున్న ఇసుక తిప్పర్లను నిలిపివేయాలని కందుకూరు హైస్కూల్ కు చెందిన 10 తరగతి విద్యార్థులు కోసిగి ఎంఇఓ 2 శోభారాణి కి ఎస్సై చంద్రమోహన్ కు పిర్యాదు చేసారు. తాము తిప్పల దొడ్డి క్రాస్ నుండి పరీక్షకు హాజరయ్యేందుకు రావాలంటే హల్వి రోడ్డులో ఎన్నో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని ముక్యంగా ఇసుక టిప్పర్ల బెడద భయంకరంగా ఉందని , ఏదైనా ప్రమాదం జరిగినా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదని వారు అన్నారు.కనుక అధికారులు పోలీసులు వెంటనే స్పందించి పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేవరకు ఇసుక తిప్పర్లను రద్దు చేయాలని వారు కోరారు.

మిర్చి పంటను మార్క్‌ఫెడ్ ద్వారా

కొనుగోలు చేయడానికి చర్యలు

బాపట్ల –నవభూమి : జిల్లాలో మిర్చి పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండిరచిన మిర్చి పంటను కొనుగోలు చేయాలని రైతులు అర్జీ ఇచ్చారన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలియజేశారు.జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిష్కరించిన అర్జీలను అప్లోడ్ చేయాలన్నారు.గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పరిష్కరించిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందారలేదని విషయాలను తెలుసుకొని వాటిని ప్రభుత్వానికి ఫీడ్ బాక్ రూపంలో ఇవ్వాలన్నారు.ప్రభుత్వం వద్ద ఉన్న మిస్సింగ్ ఎంప్లాయ్ డేటాలో ఉద్యోగుల వారి కుటుంబాల వివరాలను వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలులో వచ్చిన అర్జీలు అన్నిటిని కూడా పంచాయతీ కార్యదర్శి లాగిన్‌లో చెక్ చేసుకోవాలని ఆయన చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలు తమకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించ వలసిందిగా కోరుచు అర్జీ ఇచ్చారన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి రిట్కెర్ ఉద్యోగుల సమస్యలపై నివేదికను ఇస్తామని ఆయన చెప్పారు.జిల్లాలో జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయులకు ఇంటి స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ అర్జీ ఇచ్చారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రెవెన్యూ అధికారులకుభూములు పరిశీలించవలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా 8 మందివిభిన్న ప్రతి భావంతులకు రూ.35 వేల విలువైన ల్యాప్ టాప్‌లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా అధికారులకు జిల్లా కలెక్టర్ బహుమతులను పంపిణీ చేశారు.నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నాటు సారా సేవించడం ఆరోగ్యానికి హానికరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ అని వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్‌ండెంట్ దేవదత్తు,జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,డిఆర్డిఏ ప్రాజెక్టు డ్కెరెక్టర్ పద్మజ,జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డ్కెరెక్టర్ వై. వెంకటేశ్వరరావు,జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేసే వారికి జరిమానాలు విధించండి

నెల్లూరు,మార్చి 17,(నవభూమి)::ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 20వ డివిజన్ హనుమాన్ జంక్షన్,స్నేహ నగర్,అక్షయ గార్డెన్,వనంతోపు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ట్మెంట్ వాసులు ఖాళీ స్థలాలలో వ్యర్థాలు విసిరేయడం,పక్క ప్లాట్లలోకి ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వంటి చర్యలను గుర్తించామని,అలాంటి వారికి జరిమానా నోటీసులు జారీ చేయమని,అలాగే పెనాల్టీ విధించమని శానిటరీ అధికారులకు ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందజేయాలని బహిరంగ ప్రదేశాల్లో వేసే వారిని గుర్తించి తప్పనిసరిగా జరిమానాలు వసూలు చేస్తామని అపార్ట్మెంట్ వాసులకు,అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు.సీసీ కెమెరాల ద్వారా బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.అదే విధంగా భవన నిర్మాణ సమయంలో నిర్మాణ సామాగ్రిని రోడ్లపై డ్రైన్ కాలువలకు అడ్డంగా వేస్తున్నారని, అలాంటి



చర్యలను ఉపేక్షించ బోమని కమిషనర్ హెచ్చరించారు.రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణ సామాగ్రి వేసిన వారికి నోటీసులు జారీ చేసి జరిమానాలు వసూలు చేస్తామని తెలియజేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతించిన మేరకు మాత్రమే నిర్మాణాలను చేపట్టాలని,అతిక్రమించిన భవనాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు,ఈఈ శేషగిరిరావు, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా,సర్వేయర్ కామేశ్వర రావు,వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందికి ప్రభుత్వ కాంట్రాక్ట్ పద్ధతిలోకి

మారుస్తూ మినిమమ్ టైమ్‌స్కేల్ ఇవ్వాలి

బాపట్ల – నవభూమి : ఎపి ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ వైద్యశాలల్లోని ఆరోగ్యశ్రీ సిబ్బంది విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారని ఎ.పి.ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధి బడుగు రాజు తెలిపారు.సోమవారం ప్రజా సమస్యలు పరిస్కార వేదికలో డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఫీల్డ్ సిబ్బందిని ప్రభుత్వ కాంట్రాక్ట్ పద్ధతిలోకి మారుస్తూ మినిమమ్ టైమ్ స్కేల్ ఇన్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి అందజేసిన వినతిపత్రంలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 17 సంవత్సరములుగా డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవా పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ లెవల్ సిబ్బందికి మినిమమ్ స్కేల్ కేడర్,ఉద్యోగ భద్రత అమలు కాలేదన్నారు.ఈ విషయమై అధికారులను చాలాసార్లు కలిసామని ఇప్పటి వరకు ఏమి జరగలేదన్నారు.ఈ నెల మార్చి 10,17,24 తేదీలలో శాంతి యుత నిరసన తెలియజేయాలని కార్యాచరణ రూపొందించు కున్నామన్నారు.ఈ నెల 10వ తేదీన చేయవలసిన కార్యక్రమాన్ని ట్రస్టు సిఇఓ పిలుపుమేరకు వాయిదా వేసి ది.12-03-2025న చర్చలో సి.ఇ.ఓ త్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారన్నారు.సి.ఇ.ఓ మా సమస్యలపై ఎటువంటి నిర్ణయము తెలుపని కారణంగా ది.17-03-2025న శాంతి యుత నిరసన తెలియజేస్తూ విధుల నుంచి

బహిష్కరిస్తున్నామన్నారు.నాగిరెడ్డి మాట్లాడుతూ తమ ప్రధాన అజెండా ను తెలియజేశారు.ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది యొక్క 17 సంవత్సరాల సర్వీసుని పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ సిబ్బంది అందరినీ ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తిస్తూ, వైద్య మిత్రాలకు డి.పి.ఓ.కేడర్, ఆఫీస్ అసోసియేట్ మరియు టీమ్ లీడర్స్ సమాన అర్హతకలిగిన కేడర్, జిల్లా మేనేజర్లకు డి.వై.ఇ.ఓ. కేడర్ అమలు చేసి కనీత వేతనం ఇవ్వాలన్నారు. డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ ఉద్యోగి చనిపోయిన కుటుంబాలకు రూ.15 లక్షలు ఎక్స్ గ్రేషియో. రిట్కెర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజ్ కల్పించాలన్నారు. డాక్టర్ ఎన్.టి.ఆర్. సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని కోరుచున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

హంతకులను వదిలిపెట్టం

పుంగనూరు-నవభూమి 'హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మీరు ధైర్యంగా ఉండండి' అని వైసీపీ కార్యకర్త వెంకట్రమణ చేతిలో హత్యకు గురైన టీడీపీ కార్యకర్త రామకృష్ణ కుటుంబీకులకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె పంచాయతీ కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త కాగతి రామకృష్ణను వేటకొడవలితో వైసీపీ కార్యకర్త వెంకట్రమణ కిరాతకంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. శనివారం రాత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నుంచి రామకృష్ణ మృతదేహాన్ని స్వగృహానికి తరలించి ఆదివారం ఉదయం 12 గంటలకు అంత్యకిర్రలు చేయాల్సి ఉంది. పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా వచ్చి రామకృష్ణ మృతదేహంపై టీడీపీ జెండా కప్పబోగా కుటుంబీకులు నిరాకరించారు. తమకు న్యాయం జరిగేవరకు అంత్యక్రియలు నిర్వహించేది లేదన్నారు. కేవలం టీడీపీలో ఉన్నామన్న కారణంతోనే వైసీపీ ప్రభుత్వంలో తమ ఇంటిళ్లపాదీ వైసీపీ కార్యకర్తల చేతిలో దాడులు, అక్రమ కేసులు, దెబ్బలు తింటూ భరిస్తూ వచ్చామన్నారు. ఇపుడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా తప్పులు చేయకపోయినా తామే కేసులు, దెబ్బలు తింటున్నామని, కుటుంబ పెద్దను కూడా కోల్పోయామని వాపోయారు. బాధితులుగా పోలీస్ స్టేషన్‌కు వెళితే పుంగనూరు సీఐ శ్రీనివాసులు తమనే తిట్టేవారని రామకృష్ణ భార్య దేవమ్మ, కుమారులు శివ, సురేశ్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ప్రభుత్వంలోనూ న్యాయం జరగకపోతే ఏమి చేయాలని ప్రశ్నించారు. చల్లా వెంటనే సీఎంకు ఫోన్ చేసి.. కుటుంబీకులతో మాట్లాడించారు. 'రామకృష్ణ హత్య దురదృష్టకరం. టీడీపీ అండగా ఉంటుంది. ఆందోళన చెందొద్దు. త్వరలోనే మంత్రులు, పార్టీ పెద్దలు మిమ్మల్ని కలుస్తారు. అంత్యక్రియలు చేయండి' అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

కోసిగిలో ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

కోసిగి.మార్చి17 (నవభూమి): మండల కేంద్రమైన కోసిగిలో ని నాలుగు సెంటర్లలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నాడు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నాలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలించి ,పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలను పరిశీలించి, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ ఎంఇఓ 2 శోభారాణి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కోసిగి లోని నాలుగు సెంటర్లలో910 విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షల కు హాజరు కావలసి ఉండగా 878 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనట్లు 32 మంది విద్యార్థులు గైరుహజరు అయినట్లు శోభారాణి తెలిపారు.అలాగే ఎస్సై చంద్రమోహన్ సైతం నాలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తులో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా పరీక్షలు జరిపిస్తామని వారు తెలిపారు.

పౌష్టిక్ మిల్లెట్ బ్యాంకింగ్ శిక్షణ కార్యక్రమం

ఎమ్మిగనూరు, మార్చి 17 (నవభూమి):ఎమ్మిగనూరు పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆస్ట్రేలియన్ కన్సిలేట్ వారి సౌజన్యంతో ఇండస్ట్రీస్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ టీజీ భరత్ ప్రోత్సాహంతో నిర్వహించిన పౌష్టిక్ మిల్లెట్ బ్యాంకింగ్ శిక్షణ చాలా దిగ్విజయంగా సాగింది. ఎమ్మిగనూరు మహిళలు చాలా ఉత్సాహంగా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిల్లెట్స్ లో కేక్స్ కుకీస్ చాక్లెట్స్ పిజ్జా బ్రెడ్లు మొదలగునవి నేర్పించడం జరిగింది. మహిళలు స్వయం ఉపాధికి ఇది ఒక మంచి సి ఓ డబ్ల్యూ ఈ రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక, సి ఓ డబ్లు ఈ ఇండియా ట్రెజరర్ అపర్ణ తెలియజేశారు. సి ఎం ఎం జయవర్ధన్ మహిళలకు ఇది ఒక మంచి అంశంగా అభివర్ణించారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఎంపీడీవో బంగారమ్మ, ఈ ఓ ఆర్ డి విజయలక్ష్మి, మెప్మా టీచింగ్ ఆర్గనైజర్ యెహోను తదితరులు మహిళలు పాల్గొన్నారు.

మదర్ థెరెస్సా పాత్రలో ఆకట్టుకున్న.. చిన్నారి పేరం సాత్విక

పమిడిపాడు, మార్చి 17 (నవభూమి) కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో ప్రగతి హై స్కూల్ నందు స్కూల్ యాజమాన్యం సోమవారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు సంఘసంస్కర్తలు, సేవ మూర్తులను గురించి తెలియజేసేందుకు విద్యార్థులతో వేషధారణ వేయించి వారి గొప్పదనాన్ని గురించి వివరించారు. ముఖ్యంగా మదర్ థెరెస్సా పాత్ర గురించి తెలియజేసిన ఐదవ తరగతి చదివే పేరం సాత్విక అనే చిన్నారి వేషధారణ అందర్నీ ఆకట్టుకుంది. విద్యార్థులకు సంఘసంస్కర్తలు గురించి తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల నిర్వహకులు వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జీదారుల ఆకలి తీర్చిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల-నవభూమి : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సమస్యలు తీర్చడమే కాకుండా వారి ఆకలను తీర్చే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేపట్టారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యలు విన్నవించు కోవడానికి వచ్చే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి భోజన సౌకర్యాలను కల్పించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి దాదాపు మూడు వందల మంది ప్రతి సోమవారం వస్తూ ఉంటారు.ప్రజా సమస్యలపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలను చూచి చలించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులకు భోజన సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనకు రూపకల్పన చేశారు.అందులో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టరేట్‌లో సుమారు 200 మందికి అర్జీదారులకు భోజన సౌకర్యాలను అక్షయ పాత్ర ద్వారా భోజనం తయారు చేయించి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ మంగళవారం 18 మార్చి 2025

ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలి

బాపట్ల-నవభూమి : ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం,గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్‌కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతూ తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చారు.సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని,వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు,ఆర్థిక లావాదేవీలు,భూ వివాదాలు,ఇతర సమస్యలతో 54 మంది అర్జీదారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని,వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్,పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ మండల పార్టీ సమావేశం

మాడుగుల మార్చి 17 నవభూమి :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద మాడుగుల మండల టీడీపీ పార్టీ సమావేశం ఉండూరు దేవుడు ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు అప్పలనాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మంజూరైన ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి రుణాలకి దరఖాస్తులు ఈనెల 22 లోగా పెట్టాలని , మండలంలో గల రైతు సోదరులకు మంజూరైన వ్యవసాయ పరికరాలు నిమిత్తం దరఖాస్తులు చేసుకోవాలని , తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలు చేసుకున్న వారు బూత్ ఇన్చార్జిల దగ్గర సభ్యత్వ కార్డులు తీసుకోవాలని , సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్త కి ఇన్సూరెన్స్ సదుపాయం గురించి తెలియ జేయడం జరిగింది. అలాగే కుటుంబ సాధికార మిత్రులు నూతనంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి 60 మంది ఓటర్ల కి ఒక మగ ఒక ఆడ సాధికార మిత్రులని 22 వ తేదీకి ప్రతి బూత్ కి ఎంతమంది అవసరమో అంత మందిని నియమించాలని , కూటమి పార్టీ అధికారంలో ఉన్నందున చేసే ప్రతి పనిలో టిడిపి జనసేన బిజెపి మిత్రులందరూ కలిసి పని చేస్తూ నిధులు గురించి గానీ స్కీములు గురించి గానీ చర్చించుకుని కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.రానున్న సంవత్సరంలో స్థానిక ఎలక్షన్లో దృష్టిలో పెట్టుకొని అందరూ పని చేయాలని తెలియజేయడం జరిగింది. నిర్లక్ష్యంగా ఉంటున్న అధికారులు గురించి సమావేశంలో చర్చిస్తూ స్థానిక నాయకుల కి తెలియజేయకుండా కార్యక్రమాలు చేస్తున్న అధికారులని గుర్తిస్తూ వారిని అధిష్టానానికి తెలియజేస్తూ రానున్న ఏప్రిల్ మే జూన్ నెలలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లో కూటమి

నాయకులందరూ కలిసి పని చేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు , మండల క్లస్టర్ ఇంచార్జెస్ పుప్పాల రమేష్ , గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు రంజిత్ వర్మ జిల్లా పార్టీ బీసీ ఆర్గనైజర్ లెక్కల కాశి బాబు ఎస్సీ సెల్ లో మరువాడ ఈశ్వరరావు , వి జే పురం సర్పంచ్, కింతలి ఎంపీటీసీ మైచర్ల సన్యాసిరావు,సత్యవరం సర్పంచు సూర్య నారాయణ, వీరనారాయణం సర్పంచ్ కొండ అప్పారావు, కేజే పురం ఎంపీటీసీ, తెలుగు యువత అధ్యక్షుడు రాజకుమార్,మాజీ ఎంపీపీ ఒంట్రు గంగమ్మ కృష్ణ,మండలంలో గల గ్రామ శాఖ అధ్యక్షులు నీటి సంఘం అధ్యక్షులు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎక్స్ ఎంపీటీసీలు ఎక్స్ సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పులికనుమ ప్రాజెక్టులో గల్లంతైన కాపలాదారు నాగేంద్ర ఆచూకీ గల్లంతు

పెద్దకడబూరు మార్చి 17 (నవభూమి) :పెద్దకడబూరు మండలం పులికనుమ ప్రాజెక్ట్ నందు పులికనుమ గ్రామానికి చెందిన మస్కి నాగేంద్ర (65) తండ్రి పేరు గొర్రెల ఈరన్న అనునతడు శనివారం రోజు రాత్రి చేపల పట్టడానికని ఒడ్డు మీద బోర్లించబడి ఉన్న తెప్ప ను తిప్పి నీటిలోకి వేయగా అది దూరంగా వెళ్ళినది దానిని గట్టుకి తీసుకురావడానికి అని నీళ్లలో దిగి ఈత కొట్టుకుంటూ వెళ్లి తర్వాత కొద్దిసేపటికి కనిపించకుండా పోయినాడు. ఈ విషయం గురించి పోలీస్ స్టేషన్ నందు కొడుకు చిన్న లక్ష్మయ్య ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి పులి కనుమ ప్రాజెక్టు నందు ఫైర్ సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.ఆదివారం సోమవారం రెండు రోజులు వెతికిన గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనబడలేదని సోమవారం పత్రిక విలేకరులకు తెలిపారు.

బాధితా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

రూ.25 వేల ఆర్థిక సాయం అందించిన తెలుగు తెలుగు తమ్ముళ్లు

బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా

కౌతాళం, మార్చి17(నవభూమి): మండలంలోని కుంటనహాల్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోయిన తెలుగుదేశం మైనార్టీ నాయకుడు రఫీ కుటుంబాన్ని టీడీపీ నాయకులు సోమవారం పరామర్శించారు.రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అడివప్ప గౌడ్ , జిల్లా ఎల్ఎల్సీ కాలువ చైర్మన్ టిప్పు సుల్తాన్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు కుంటన హాల్ గ్రామ నాయకులు దొడ్డ బసన్న గౌడ్ , కరి బసన్న గౌడ్ తదితరులురూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితా కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోవడం చాలా బాధాకరమన్నారు. ఘటన జరిగినందుకు చాలా చింతిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్ , మారెప్ప , తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

కాశినాయన మార్చి 17 (నవ భూమి) :ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా గిద్దలూరు రైల్వే స్టేషన్ ఎదురుగ ఉన్న సాధువులు రోడ్ సైడ్ ఉన్న నిర్భాగ్యులకు పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన , ఇండ్ల చెన్నారెడ్డి జ్ఞాపకార్థం వారికొడుకు కోడలు ఇండ్ల హుషేన్ రెడ్డి పద్మావతి దంపతులు భోజనం ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. ఆకలిగా వున్నవారికి కడుపునిండా భోజనం ఏర్పాటు చేస్తే అంత కన్నా పుణ్యకార్యక్రమము మరొకటి లేదన్నారు రాచర్ల గేట్ సెంటర్, కుమ్మరామ్ కట్ట, రైల్వే స్టేషన్ ఎదురుగ గాంధీబొమ్మ సెంటర్ లలో ఉన్న నిర్భాగ్యులైన వారికి భోజనం పాకెట్స్ అందించారు. భోజనానికి ఆర్థిక సహాయం అందించిన పద్మ హుషేనరెడ్డి దంపతులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరుపున బి యస్ నారాయణ రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో వడ్డే రమణయ్య రవిగౌడ్ లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పురోగతి చూపించాలి

- 10వ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం, మార్చి 17 నవభూమి :ఉపాధి హామీ పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పీడీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, క్షేత్రస్థాయి హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్ కు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, వారంలోపు అన్ని గ్రౌండ్ చేయాలని, నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలన్నారు. పశువుల షెడ్లలో పురోగతి తీసుకురావాలన్నారు. ఖాళీగా ఉన్నచోట ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వందరోజుల పనులు పూర్తి చేసుకున్న వారికి సంబంధించి వారానికి 20,000 చొప్పున పెండింగ్ పూర్తి చేసి కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వంద రోజుల దగ్గర ఉన్న వారికి పనులు కల్పించి వంద రోజుల పనిదినాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్ల పెండింగ్ వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. అమృత్, మినీ అమృత సరోవర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, రూట్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పెండింగ్ గ్రౌండ్ చేయాలన్నారు. వేసవికాలం నేపథ్యంలో ఉపాధి కూలీలకు పనివేళలు ఉదయం 6 నుంచి 11 వరకు ఉండేలా చూసుకోవాలని, కూలీలకు తాగునీరు అందించాలని, షేడ్ ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీలలో మంజూరైన ఫారం ఫాండ్ పనులు గ్రౌండ్ చేసుకోవాలని, పూర్తయిన పల్లె పండుగ పనులను వెంటనే ప్రజాప్రతినిధులచేత ప్రారంభించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ సలీం భాషా, పంచాయతీరాజ్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల ఫామ్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, 10వ తరగతి పరీక్షలపై సమీక్ష..అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్నికల ఫామ్స్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, 10వ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలు, తదితర అంశాలపై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్ లు, హౌసింగ్ అధికారులు, డిఈఓ, ఎంఈఓలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఫామ్స్ కి సంబంధించి ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు మొత్తం 5,134 పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే డిస్పోజల్ చేయించాలన్నారు. ఎలాంటి హడావిడి లేకుండా ప్రాపర్ ప్రాసీజర్స్ ప్రకారం నోటీసులు అందించి సకాలంలో ఫామ్ లను పరిష్కరించాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పి4 సర్వే 327 పెండింగ్ ఉందని, ఒక రోజులోగా పూర్తి చేయాలన్నారు. ఎంప్లాయిస్ మిస్సింగ్, హౌస్ ఇమేజెస్ జియో కోఆర్డినేట్స్, నాన్ రెసిడెన్స్ ఆఫ్ ఏపీ, డెత్ మార్క్ సిటిజన్స్, మిస్సింగ్ సిటిజన్స్ ఇన్ హౌస్ హోల్డ్, లెదర్ ఆటిజన్స్ సర్వే, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డ్రైవ్ మోడ్లో పెండింగ్ ని పూర్తి చేయాలని ఆదేశించారు.లిజిల్లాలో 10వ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి డిఆర్ఓ పూర్తి బాధ్యత తీసుకోవాలని, కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఈఓలు పదో తరగతి పరీక్షలను మానిటర్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లలో ప్రశ్నాపత్రాలు విత్డ్రా, డిపాజిట్ చేసేటప్పుడు ఎంఈఓలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతిరోజు ఎంఈఓ ఒక పరీక్ష కేంద్రాన్ని, తహసీల్దార్ ఒక పరీక్ష కేంద్రాన్ని, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు రోజుకు ఒక సెంటర్ ని తనిఖీ చేయాలన్నారు. అలాగే డిఆర్ఓ, డిఈఓ, ఓపెన్ స్కూల్ అధికారి ప్రతిరోజు ఒక స్కూల్ ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మాలోల, డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలు చేరుకోడానికి చిత్తశుద్ధితో పనిచేయాలి

బాపట్ల - నవభూమి : ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.సీఎంతో జిల్లా కలెక్టర్ల రెండో సమీక్షలో చర్చించిన అంశాలు,తీసుకున్న చర్యలపై జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు.ప్రభుత్వ ప్రామాణికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చురుకుగా పనిచేస్తుందని ఆ దిశగా అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు.విద్యాశాఖ,రోడ్లు భవనాలు,ఐటిఐ,మహిళా శిశు,సంక్షేమ శాఖ,మునిసిపాలిటీలలో చెత్త నిర్వహణ,వైద్య విధాన పరిషత్ శాఖలు పనితీరు సరిగా లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో సంబంధిత శాఖలు వెనుకబాటుపై ఆయన ఆరా తీశారు.అధికారుల పనితీరు మార్చుకోవాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్లిక్తంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు.గడువులోగా సాధించాల్సిన ప్రగతి నివేదికలను పట్టించుకోకపోవడం సరికాదన్నారు.లోపాలను సవరించుకుంటూ అధికారులు ముందుకు సాగాలని మార్గ నిర్దేశం చేశారు.వ్యవసాయం,ఉద్యాన పంటలు,ఆక్వా అనుబంధ రంగాలలో ఉత్పత్తులు,ఆదాయం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.ప్రధానంగా సేంద్రియ వ్యవసాయంలో లక్ష్యాలు చేరుకోవడానికి రైతులను మరింత ప్రోత్సహించాలన్నారు.పంటల విస్తీర్ణం మరింత పెరగాలన్నారు.42,864 మంది రైతుల అభ్యున్నతికి జిల్లాకు కేటాయించిన రూ.75.80 కోట్లు నిధులు సమర్థంగా వినియోగించాలన్నారు.రైతుల వివరాల నమోదులో 72శాతం ఉండడం ఏమిటని ప్రశ్నించారు. సూక్ష్మ బిందు సేద్యంలో 71 శాతం పురోగతిని అధిగమించాలన్నారు.ఆక్వా పార్క్ నిర్మాణంపై ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు.హ్యాచరీలు, రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి రసాయనాల ఉద్ధారాలు,వ్యర్థాలు,వృధానీటి విడుదలలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా తనిఖీ చేయాలని ఆదేశించారు.ఇందుకోసం వివిధ శాఖల అధికారులను కమిటీగా నియమిస్తామన్నారు.రానున్న ఏడాదిలో 200 ఎకరాలలో మడ అడవులు అభివృద్ధి లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఉచిత ఇసుక విధానంలో అక్రమాలు,అవినీతికి తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సూర్య ఘర్ పథకం కింద 53,105 దరఖాస్తులు రాగా తక్షణమే యూనిట్లను తక్షణమే స్థాపించాలన్నారు.కళాశాలలు,పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ నవీకరణ ప్రక్రియ జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు.ఆధార్ నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఏరియా వైద్యశాలల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.పట్టణ ప్రాంతాలలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సరిగా లేదన్నారు.పారిశుద్ధ్య కార్యక్రమాలు మెరుగుపరచాలన్నారు.చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.ప్రతి ఇంటి నుంచే తడి పొడి చెత్త వేరు పరచడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు.కుక్కల ఉత్పత్తిని నియంత్రించేలా వ్యాక్సినేషన్ ప్రక్రియ సమర్ధంగా చేపట్టాలన్నారు.కుక్కలను హింసించడం వంటివి చేస్తే సహించేది లేదన్నారు.మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల పింఛన్ లబ్ధిదారుల విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు.మాదకద్రవ్యాల ఉత్పత్తి, విక్రయాలపై ఉక్కు పాదం వేయాలని కలెక్టర్ ఆదేశించారు.బాపట్ల జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణ వస్తున్నాయని,సమగ్ర విచారణ చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ గ్రావెల్ తోలకాలపై చర్య తీసుకుని కేసును నమోదు చేస్తాం

దెందులూరు తాసిల్దార్ సుమతి

దెందులూరు మార్చి 17 నవభూమి :దెందులూరు మండల పరిధిలోని పెరుగుగూడెం నుండి కొత్తపల్లి వరకు పోలవరం కుడికాలపై అక్రమార్కులు అక్రమంగా రాత్రులు మట్టి తరలించే వారిపై గట్టిగా నిఘ పెట్టామని ఎవరైనా మట్టి తరలిస్తే వారి వాహనాలు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేస్తామని దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అన్నారు. రాత్రులు కొంతమంది అక్రమంగా మట్టి తరలిస్తున్నారని పత్రికల్లో వచ్చిన కథనాలపై ఆమె స్పందించారు ప్రస్తుతం పోలవరం కాలవపై ఎలాంటి తవ్వకాలు జరగడంలేదని ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రులు సైతం తమ గ్రామ రెవెన్యూ అధికారులు అక్రమ మైనింగ్ పై పర్యవేక్షణ చేస్తున్నారని అలాంట వాటిపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సైతం ఎవరైనా పోలవరం కాలువ గట్టుపై అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించారని ఎవరైనా అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా పోలవరం కాలగట్టును దొంగతనంగా మట్టిని తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ సుమతి హెచ్చరించారు.

ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా ఉంటాం

తెలుగుదేశం నాయకులు

ఆర్థిక సాయం అందించి ధైర్యం చెప్పిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బస్సప్ప , బాపురం మోహన్ రెడ్డి , రమేష్ గౌడ్

కౌతాళం, మార్చి17(నవభూమి): కౌతాలం మండలంలోని కుంటనహాల్ గ్రామంలో శనివారం రాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో తెలుగుదేశం మైనార్టీ నాయకుడు రఫీ ఇల్లు కాలిపోయి నిరాశ్రయులయ్యాడు.బాధిత కుటుంబాన్ని తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప , రమేష్ గౌడ్ , మోహన్ రెడ్డి సోమవారం పరామర్శించి, రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప , రమేష్ గౌడ్ మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కాలిపోవడం చాలా బాధాకరమన్నారు. కష్టాకాలంలో ధైర్యంగా ఉండాలని రఫిక్ కు సూచించారు. తాము అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వంలో కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు దొడ్డ బసన్న గౌడ్ , మైనార్టీ నాయకులు రెహమాన్ ,సిద్దు , రాజబాబు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

1.5 కేజీల గంజాయి స్వాధీనం

కాశినాయన మార్చి 17 (నవభూమి) :బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చెన్నపల్లి ఎస్టీ కాలిని వద్ద గంజాయి అమ్ముతున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న బద్వేల్ అర్బన్ పోలీసులు , వారి వద్ద నుండి 1.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణా గాని , అమ్మకాలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము అని బద్వేల్ సీఐ రాజగోపాల్ తెలిపారు.

పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

ఆత్మకూరు-నవభూమి :ఆత్మకూరు నియోజకవర్గ పరిధి లోని మండలాల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ పర్యవేక్షణ తో పరీక్షల పకడ్బందీగా నిర్వహించారు.ఆత్మకూరు పట్టణ పరిధిలోని పదవ తరగతి పరీక్షలు రాసే కేంద్రాల వద్ద పోలీసులు గట్టి పర్యవేక్షణ నిర్వహించారు.. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన దృష్ట్యా పరీక్షల సమయంలో పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఆత్మకూరు సీఐ గంగాధర్ తెలిపారు.. విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలగకుండా కేంద్రాల సమీపంలో ఎవరు రాకూడదని ఆదేశాలు ఇచ్చారు.. పరీక్షలు ప్రారంభం కావడంతో సమీపంలో ఉండే ప్రతి ఒక్కరిని కేంద్రాలకు దూరంగా పంపివేశారు.. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయవలసిందిగా సిఐ సూచించారు... విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా సీఐ కోరారు..